RNI NO: APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం | 27 | జూలై | 2026

# మురళి కృష్ణ మిల్క్ పార్లర్‌లో పన్నీర్ గొడవ

## చీజ్ నాణ్యతపై మొదలైన ప్రశ్నతో , వ్యక్తిగత దూషణలు, అట్రాసిటీ కేసు వరకు!

## కుషాయిగూడలో కలకలం రేపిన మిల్క్ పార్లర్ వివాదం

## మహిళతో అనుచితంగా మాట్లాడారన్న ఆరోపణలు

కుషాయిగూడ జులై 26 (తెలంగాణ వాణి)

ఓ మిల్క్ పార్లర్‌లో పన్నీర్ నాణ్యతపై అడిగిన ప్రశ్న చివరకు వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, పోలీసు కేసు వరకు వెళ్లిన ఘటన కుషాయిగూడలో చర్చనీయాంశమైంది. ఆహార నాణ్యతపై వినియోగదారురాలు వ్యక్తం చేసిన సందేహం ఫోన్ సంభాషణలో తీవ్ర వాగ్వాదానికి దారి తీసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.సమాచారం ప్రకారం, కుషాయిగూడలోని మురళీకృష్ణ మిల్క్ పార్లర్‌కు పన్నీర్ కొనుగోలు చేసేందుకు వెళ్లిన ఓ మహిళ అక్కడ కొంతమంది వినియోగదారులు చీజ్ నాణ్యతపై అభ్యంతరం వ్యక్తం చేయడం గమనించారు. దీంతో కల్తీ ఆహార పదార్థాలపై తరచూ వార్తలు వస్తున్నాయి... ఇక్కడ పరిస్థితి ఎలా ఉంది? అని ప్రశ్నించినట్లు తెలుస్తోంది.దీనిపై దుకాణ యజమాని స్థానిక జర్నలిస్ట్ ఎంపల్లి పద్మారెడ్డికి ఫోన్ చేసి మాట్లాడించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం జరిగిన ఫోన్ సంభాషణలో మహిళతో అసభ్యకర పదజాలం ఉపయోగించి, వ్యక్తిగతంగా దూషించారని, బెదిరింపులకు పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించారు.

### మహిళతో మాట్లాడే తీరు ఇదేనా?

బాధితురాలు అందజేసిన కాల్ రికార్డింగ్ ఆధారంగా, ఫోన్‌లో అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులు చేసినట్లు పేర్కొంటూ పోలీ సులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై మహిళా సంఘాల ప్రతినిధులు, కొం దరు జర్నలిస్టులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.జర్నలిస్టు అనే గుర్తింపును పక్కన పెట్టినా, ఒక మహిళతో ఇలాంటి భాషలో మాట్లాడటం సమంజసమేనా? అభిప్రాయ భేదం ఉంటే చట్టబద్ధంగా స్పందించాలి కానీ వ్యక్తిగత దూషణలు ఎందుకు? అంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

### ఆహార భద్రతపై ప్రశ్నలు

ఈ ఘటనతో పాటు మిల్క్ పార్లర్‌లో విక్రయిస్తున్న పాల ఉత్పత్తుల నాణ్యతపైనా స్థానికంగా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) అధికారులు దుకాణంలో తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితిని వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

### అట్రాసిటీ కేసు నమోదు

బాధితురాలి ఫిర్యాదు మేరకు కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఎంపల్లి పద్మారెడ్డిపై ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టానికి సంబంధించిన నిబంధనల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎలగందులను దత్తత తీసుకుంటా

## ఎవర్‌గ్రీన్ గ్రామంగా తీర్చిదిద్దుతా

## ఎలగందుల గ్రామఅభివృద్ధే ప్రధాన లక్ష్యం

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తా

## పేదలకు ఇండ్ల పట్టాలతోపాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు కృషి చేస్తా

## పెండింగ్ బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తాం

## 25 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన రాజేందర్‌రావు

## కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్



కరీంనగర్, జులై 26 (తెలంగాణ వాణి)

ఎలగందుల గ్రామాన్ని అన్ని రంగా ల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తాను దత్తత తీసుకుంటానని, గ్రామాన్ని ఎవర్‌గ్రీన్‌గా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు.గ్రామ అభివృ ద్ధికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధిత మంత్రులతో మాట్లాడి మంజూరు చేయి స్తానని హామీ ఇచ్చారు.ఆదివారం కొత్తపల్లి మండ లం ఎలగందుల గ్రామంలో బీవీజీ రామ్‌జీ నిధుల ద్వారా రూ.25 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకు లతో కలిసి రాజేందర్‌రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవ త్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎలగందుల బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని తెలిపారు. ఇప్పటికే ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో మాట్లాడినట్లు చెప్పారు. అవసరమైన నిధులు మం జూరు చేయించి బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నా మని పేర్కొన్నారు.గ్రామ చెరు వు సమస్యను కూడా శాశ్వతంగా పరిష్కరిస్తా మని, చెరువులో పేరుకుపో యిన గ్రానైట్ డస్ట్,సిల్ట్ తొలగింపునకు చర్యలు చేపడతామని తెలిపారు. ముదిరాజ్ సోదరుల ఉపాధి అవకా శాల కోసం ప్రత్యేక దృష్టి సారించామని, ఈ విషయమై ఇరిగే షన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్,మత్స్యశాఖ అ ధికారులతో చర్చించినట్లు వెల్లడించారు.ఎలగందుల ముంపు గ్రామమనీ,ఇందిర మ్మ ఇళ్ల మంజూరులో కొంత అన్యాయం జరిగిందని, అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇప్పించి ఇందిర మ్మ ఇళ్లు మంజూరు చేయిం చేలా కలెక్టర్‌తో మాట్లాడతా నని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రజల కు సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నిమ్మల అంజన్న మాట్లాడుతూ గ్రామంలోని పేదలకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేయాలని రాజేందర్‌రావు ను కోరారు.అలాగే బీవీజీ రామ్‌జీ నిధుల ద్వారా రూ.25 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినం దుకు ఆయనకు కృతజ్ఞత లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజన్న, ఉపసర్పంచ్ గసికంటి కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి ఏఎంసి డైరెక్టర్లు పంజాల శ్రీనివాస్ , బోనాల శ్రీనివాస్ , రావణ వేణిసంపత్ , వార్డు సభ్యులు వంగ కొమురెల్లి , గుండ మల్లయ్య, బోనాల లావణ్య లక్ష్మణ్, బోనాల పద్మ పరశురాం , అరె లక్ష్మి పరశురాం ,గసికంటి రాజేందర్, బైరెడ్డి అంజలి శ్రీని వాస్, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గుండ మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు అరె మల్లేశం, ఎలగందల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గొట్టె రేణుక కాంగ్రెస్ నాయకులు , పం జాల కృప సాగర్ , బోనాల అశోక్ ,చెట్టి తిరుపతి, జంగిలి రమేష్ , బోనాల కరుణాకర్ ,దుర్గం అంజయ్య, రావణవేణి తిరుపతి, అస్తపురం మహేష్, రంగవేణి రవీందర్, గిర్ర రవి, ఒరుగంటి చంద్రయ్య ఎద్దండి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా పోచమ్మ తల్లి బోనాల వేడుకలు



కరీంనగర్:జులై 26 (తెలంగాణ వాణి)

కరీంనగ ర్ నగరంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా,కన్నుల పండు వగా నిర్వహించారు. నగరంలోని చింతకుంట, కిసాన్ నగర్,శివాజీ నగర్, పసుల నారాయణ కాలనీ ప్రాంతాలలో భక్తులు అమ్మ వారికి ఘనంగా బోనాలు సమర్పించారు.ఈ వేడుక లకు కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్,మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్నూరు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా వారు స్వయంగా అమ్మవారి బోనం ఎత్తుకొని ఆలయం వరకు చేరుకుని,భక్తిశ్రద్ధల తో అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లా లని,కాలం కలిసివచ్చి సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు కళకళలా డాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన నాయకులు,మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వభావపూర్ణతే బాలసాహిత్యానికి భూమిక

## నేషనల్ బుక్ ట్రస్ట్ దక్షిణ ప్రాంత అధికారి డా. పత్తిపాక మోహన్





కరీంనగర్ టౌన్, జులై 26 (తెలంగాణ వాణి)

స్వభావ పూర్ణత వున్నప్పుడే బాల సాహిత్యం వర్ధిల్లుతుందని, బాలలకు అందుతుందని నేషనల్ బుక్ ట్రస్ట్ దక్షిణ ప్రాంత అధికారి డాక్టర్ పత్తిపాక మోహన్ అన్నారు. ఆదివారం ఆయన కరీంనగర్ ఫిలిం భవన్ లో జరిగిన డాక్టర్ నలిమెల భాస్కర్ బాలల పాటలు "పిల్ల తెమ్మెరలు" పుస్తక ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథిగా మరియు ఆవిష్కర్త గా హాజరై మాట్లాడారు. ఆనందం, అనుభూతి ప్రధానమైతే ప్రభోదం,బోధన,నీతి నిజా యితీలు తర్వాత అంటూ బాల సాహిత్యం ఎక్కడైనా ఒక్కటే అని వాళ్లకు సాహిత్యం అందినప్పుడే ఆ తరం వర్ధిల్లుతుందని ఆయన అన్నారు.అన్ని భాషల్లోని బాలసా హిత్యం అవలోకించే అవకాశం తనకు కలిగిందని భారతీయ భాషలలో బాల సాహిత్యం ఇంకా ఎక్కువగా పిలవడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆత్మతో ప్రేమగా చదివేవారు పిల్లలు మాత్రమే. మానేరు తీర చాలామంది కవులు తయారు చేసిందని, భాస్కర్ కవి కాకుండా గొప్ప మానవతా వాది అని చెప్పారు.ప్రముఖ బాల సాహిత్య వేత్త వి ఆర్ శర్మ మాట్లాడుతూ తనకు అనేక సం వత్సరాల నుంచి భాస్కర్ తో అనుబంధం ఉందని పేర్కొంటూ ఈ పుస్తకంలోని పాటలు తొలిసారిగా వినే అవకాశం తనకే దక్కిందన్నారు. తనకు నచ్చినట్లు జీవించ డమే భాస్కర్ ఆరోగ్య రహస్యమని భాస్కర్ ఏ కవిత రాసినా చాలా గొప్పగా ఉంటుందన్నారు. బాల సాహిత్యం యొక్క గుణాలలో ఆనందం, విజ్ఞానం ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరొక ప్రముఖ బాలసా హితీవేత్త గరిపల్లి అశోక్ మాట్లాడుతూ పిల్లల్లో గొప్ప సృజనాత్మకత దాగి ఉందని దాన్ని వెలికి తీస్తే అనేక గొప్ప పుస్తకాలు వెలువ డుతాయని తెలిపారు. పిల్లల ఆలోచనలు విశాలమైనవని తెలిపారు.భాషా ప్రయోగాలు అనేకం పుస్తకం లో ఉన్నాయన్నారు. ప్రముఖ కవి కూకట్ల తిరుపతి మాట్లాడుతూ భాస్కర్ గొప్ప భాషావేత్త అని పేర్కొన్నారు. అతని సూచనతోనే బాలసాహిత్యంలో బాలశిక్షను రూపొందించానని అది దక్షిణ ఆఫ్రికాలో తెలుగువారికి పాఠ్యపుస్తకంగా ఉందన్నారు.కవి గాయకుడు విమర్శకుడు అన్నాడి గజేందర్ రెడ్డి పుస్తకంలో ఉన్న పాటలను చక్కగా గానం చేసి అందులో ఉన్న విశేషాలను వివరించారు. సంస్థ అధ్యక్షుడు మని శెట్టి గోపాల్ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సమైక్య సాహితి అనేక విశిష్ట కార్యక్రమాలను చేపడుతూ ఉండడం ఆనందంగా ఉందన్నారు. పుస్తక రచయిత డాక్టర్ నలిమెల భాస్కర్ మాట్లాడుతూ అందరి ప్రోత్సాహంతోనే ఈ బాలల పాటలు వెలువరిస్తున్నానని తెలిపారు.ఈ పుస్తకంలోని పాటలను వీడియో రూపంలో చిత్రీకరించిన కవి మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చిన్నప్పటినుండే పిల్లల్లో సృజనాత్మకత ఉండేలా రచనల ద్వారా కృషి చేయాలని తెలిపారు. ఎరువు వేసిన మొక్క ఏపుగా పెరిగినట్లు మంచి సాహిత్యం ద్వారా పిల్లలు సంపూర్ణ వికాసం సాధిస్తారని చెప్పారు. అలాగే తన మనవరాలు ఔచిత్య ఈ పుస్తకానికి కవర్ పేజీ డిజైన్ చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సాహితీ గౌతమి అధ్యక్షుడు నంది శ్రీనివాస్,సంస్థ ప్రధాన కార్యదర్శి కె ఎస్ అనంతా చార్య,కాండూరి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు.అనంతరం అతిథులను సన్మానించారు. కవులు రచయితలు ఈ కార్యక్రమంలో అధికంగా పాల్గొని విజయవంతం చేశారు

# మండల రైతు వేదికల్లో మూడు రోజుల పాటు విత్తన మేళాలు : జిల్లా కలెక్టర్ పిలుపు

కరీంనగర్:జులై 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)





ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో వర్షాభావ పరిస్థి తులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటలతో పాటు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పం టల వైపు దృష్టి సారిం చాలని జిల్లా కలెక్టర్ సూచిం చారు. మారుతున్న వాతావ రణ పరి స్థితులకు అనుగు ణంగా సాగు విధానాలను మార్చుకోవడం ద్వారా రైతులు నష్టాలను తగ్గిం చు కుని మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుం దని తెలిపారు.ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఉన్న రైతు వేదికలలో సోమవారం ,మం గళ వారం,బుధవారం మూడు రోజుల పాటు ప్రత్యామ్నా య పంటల విత్తన మేళా నిర్వహి స్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ మేళాల్లో రైతులకు వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను అందుబాటులో ఉం చడంతో పాటు ఆయా పంటల సాగు విధానం, విత్తనాల ఎంపిక,ఎరువుల వినియోగం, నీటి యాజమా న్యం,తెగుళ్ల నివారణ వంటి అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఎల్‌నినో ప్రభావం కారణం గా సాధారణం కంటే తక్కు వ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతు లు అధిక నీటి అవసరమ య్యే పంటలకు బదులుగా చిరుధాన్యాలు,అపరాలు (పప్పుధాన్యాలు),నువ్వు లు,ఆముదం, కూరగాయల పంటలు సాగు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పంటలు తక్కువ నీటితోనే సాగు చేయడానికి అనుకూ లంగా ఉండటంతో పాటు రైతులకు మంచి ఆదాయా న్ని అందించే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొ న్నారు.రైతులు తమ ప్రాంతంలోని రైతు వేదికలకు హాజరై నాణ్యమైన విత్తనాలను పొందడంతో పాటు వ్యవసా య నిపుణుల సూచనలు తీసుకుని వాతావరణ పరి స్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవా లని కలెక్టర్ కోరారు.ప్రభు త్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని,వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు అందిస్తారని తెలిపారు.జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకో వాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# బహుజనుల రాజకీయ ఆకాంక్షలకు అంకురార్పణ చేసిన చక్రవర్తి చత్రపతి సాహూ మహారాజ్

## బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం





కామారెడ్డి, జులై 26 (తెలంగాణ వాణి)

బహుజనుల రాజకీయ ఆకాంక్షలకు అంకురార్పణ చేసిన చక్రవర్తి చత్రపతి సాహూ మహారాజ్ అని బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రం లో 124 వ రిజర్వేషన్ ల దినోత్సవం సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహుజన రాజ్యాధికార సంకల్ప దివస్ సభకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహూ మహారాజ్ గారి చిత్రపటానికి మరియూ బహుజన మహాపురుషులైన మహాత్మా పూలే, బాబాసాహేబ్ అంబేద్కర్ , మాన్యశ్రీ కాన్షీరామ్ గార్ల చిత్రపటాలకు పూల మాల వేసి నివా ళులు అర్పించి అనంతరం సభలో పాల్గొన్నారు. అనగారిన కులాల రాజకీయ ఆకాంక్షలకు బీజం వేసిన రోజు జూలై 26 అనగారిన కులాల రాజకీయ ఆకాంక్షలకు బీజం వేసిన రోజు జూలై 26 అని అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. వేలాది సంవత్సరాలుగా బ్రాహ్మణీయ వ్యవస్థ వలన శూద్ర కులాలు అక్షరానికి , ఆస్తి కి , ఆయుధానికి , అధికారానికి, ఆత్మ గౌర వానికి దూరంగా జంతువుల కంటే నీచంగా చూడబడుతున్న సమాజం అభివృద్ధి చెందాలంటే వారికి రాజ్యం లో ప్రాతినిధ్యం కల్పించడం ఒక్కటే మార్గమని అందుకు తన రాజ్యం లో శూద్రులకు అనగా బ్రాహ్మణేతరులకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించిన రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహూ మహారాజ్ అని కొనియాడారు. మహాత్మా పూలే ప్రారంభించిన పాఠశాలలను తిరిగి తెరిచి విద్య వ్యాప్తి కోసం కృషి చేశారు అని అన్నారు .

### బ్రాహ్మణిజం మీద యుద్ధం ప్రకటించిన సాహూమహారాజ్

బ్రాహ్మణిజం మీద యుద్ధం ప్రకటించిన సాహూమహారాజ్ గారు బ్రాహ్మణ వాదం వలన సమాజం లో వివక్ష కు గురైన క్రింది కులాల వారికి హస్టళ్లను స్థాపించారు. బ్రాహ్మణవాదం వలన సమాజం లో బ్రాహ్మణేతరులను అనుచు వేయడానికి వారు తయారు చేసిన మనుధర్మ శాస్త్రం వలన సమాజం లో ఏర్పడ్డ అంటరాని తనం నిర్మూలన కోసం అస్పృశ్యుడి చేత హోటల్ పెట్టించారు. దేవదాసి వ్యవస్థ రద్దు కోసం , బాల్యవివాహాల రద్దు కోసం , వితంతువుల పునర్వివాహం కోసం , కోటి పద్ధతి రద్దు కోసం , వతన్ దారి వ్యవస్థ రద్దు కోసం వడ్డి వ్యాపార నిషేధం కోసం ఆయన అనేక చట్టాలను తయారు చేసిన గొప్ప చక్రవర్తి అని కొనియాడారు. ఈయన తీసుకున్న సాహసోపేత నిర్ణయాల వలన బ్రాహ్మణ వాదం ను కూకటి వేళ్ళతో పెకిలిం చబడింది అని అన్నారు. బాబాసాహేబ్ అంబేడ్కర్ ప్రారం భించిన మూక్ నాయక్ పత్రికకి సహాయం చేస్తూ బాబాసాహేబ్ ని ప్రోత్సహించి పై చదువుల కోసం ఆర్థిక సహాయం అందించారు అని అన్నారు.

### నేడు రిజర్వేషన్‌లు ప్రమాదంలో ఉన్నాయి

సాహూ మహారాజ్ ప్రారంభించిన రిజర్వేషన్ ల ఉద్దేశంను నేటికి మనువాద పాలకులు నెరవేర్చలేక రిజర్వేషన్ల ను తుం గలో తొక్కి బహుజనుల వెనుకబాటు తనానికి కారణం అవు తున్నారు అని నిషాని రామచంద్రం అన్నారు. దేశం రో రాజ్యాంగం అమలు అయిన తరువాత కూడ 43 ఏండ్ల పాటు బిసి లకు ఏ రంగం లో కూడ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్ బిజెపి కమ్యూనిస్టు పార్టీలు అడ్డుకున్నాయి అని అన్నారు. నేడు బిసిలతో పాటు ఇతర కులాలు వెనుకబడి పోవ డానికి కారణం కాంగ్రెస్ బిజెపి పార్టీ లే అని అన్నారు. రానున్న ఎన్నికల్లో మనువాద పార్టీ లను ఓడించి బీఎస్పీ ని గెలిపించి సాహూ మహారాజ్ ఆశయాలను నెరవేర్చాలని అన్నారు.

### సాహూ ఆశయాలను నెరవేర్చిన మాన్యవర్ కాన్షీరామ్

ఉత్తర ప్రదేశ్ లో రాజ్యాధికారం సాగించడం ద్వారా సాహూ ఆశయాలను నెరవేర్చినారు. మాన్యవర్ కాన్షీరామ్ గారు భారత దేశం లో బహుజన ఉద్యమం ను దేశం నలుమూలల వ్యాప్తి చేస్తుంటే భారత ప్రభుత్వం దిగివచ్చి 1979 లో సాహూ పేరు మీద తపాల బిళ్ల ను సైతం విడుదల చేయక తప్పలేదు అని అన్నారు. 1895 లో బ్రిటీష్ మహారాణి సాహూ రాజు గారికి "మహారాజు" అనే బిరుదు ప్రదానం చేసింది అని అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు .

### ఇతర పార్టీల నుండి బీఎస్పీలో చేరికలు

జుక్కల్ అసెంబ్లీ ఇంచార్జి ఎర్ర గోపాల్ ఆద్వర్యం లో ఈ రోజు బహుజన్ సమాజ్ పార్టీ లో నిషాని రామచంద్రం సమక్షంలో సుమారు 30 మంది బీఎస్పీ లో చేరగా వారందరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### కామారెడ్డి డిక్లరేషన్‌ను విస్మరించి బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ విస్మరించి బిసిలను మోసం చేసిందని అడ్వకేట్ నిషాని రామచంద్రం విమర్శించారు. కాం గ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి వేదికగా బీసీల కోసం ఒక ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించిం ది.ఆ డిక్లరేషన్‌లో ప్రధా నంగా కుల గణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో కులగణన నిర్వ హిస్తామని,బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేష న్లు పెంచుతామని ప్రకటిం చింది. స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ పంచాయతీలు, మున్సిపాలిటీలలో బీసీలకు రిజర్వేషన్‌ను 23% నుంచి 42% కు పెంచుతామని కాంగ్రెస్ ప్రకటించి బిసి ల ఓట్లు వేసుకోని అధికారం లోకి వచ్చి బిసి లను మోసం చేసిందని అన్నారు . ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 42% రిజర్వేషన్ ప్రభుత్వ నిర్మాణ, నిర్వహణ పనుల కాంట్రాక్టుల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తుందని అన్నారు మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్-ప్లాన్‌బీసీ సబ్-ప్లాన్‌కు చట్టబద్ధ హోదా కల్పించి,ప్రతి సంవత్సరం రూ.20,000 కోట్ల చొప్పున,ఐదేళ్లలో మొత్తం రూ.1 లక్ష కోట్లు బీసీల అభివృద్ధికి ఖర్చు చేస్తామని ప్రకటించి నేటికి చేయడం లేదన్నారు ప్రత్యేక ఎంబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖఅత్యంత వెనుకబడిన వర్గాల (ఎంబీసీ ) కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని తెలిపింది. కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్,సంవత్సరానికి రూ.20 వేల కోట్ల నిధులు, రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు,ప్రతి కులానికి కార్పొరేషన్లు ,ప్రత్యేక మంత్రిత్వ శాఖ వంటి అనేక హామీలు ఇచ్చింది.ఇవన్నీ ప్రజల ముందే ప్రకటించి ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నయ వంచనకు గురి చేస్తుంది అని అన్నారు.ఈ సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జ్ రోహిదాస్,జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ రాజేందర్ జుక్కల్ అసెంబ్లీ ఇంచార్జ్‌లు ఎర్ర గోపాల్ , రాసిగొల్ల బాబు ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు సాయి బాబు,కామారెడ్డి అధ్యక్షులు నత్తి జీవన్ , జుక్కల్ అసెంబ్లీ అధ్యక్షులు బంగారి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.